పూర్వ విద్యార్థుల సమ్మేళనం

గురువులను సన్మానించినపూర్వ విద్యార్థులు

పరిగి, అక్టోబర్ 11: పరిగి మండలం మిట్టకోడూర్ ఉన్నత పాఠశాలలో 2008-09 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అప్పట్లో తమకు విద్యాబోధన చేసిన ప్రధానోపాధ్యాయులు విజయ్‌కుమార్, ఉపాధ్యాయులు శ్రీధర్‌రెడ్డి, మంజుల, శైలజ, విద్యా వలంటీర్లు పి.మాణిక్యం, ఎస్.వీరప్ప, నర్సింహులు, భాగ్యలక్ష్మీలను పూర్వ విద్యార్థులు సన్మానించారు. చిన్నప్పటి జ్ఞాపకాలను మరోసారి నెమరు వేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు డి.శ్రీనివాస్, గోవర్ధన్, జగదీశ్వర్‌గౌడ్, నర్సింహులు, వెంకటేష్, మహేశ్వరి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

దసరా ఉత్సవాలకు ఏర్పాట్లు

ఏర్పాట్లు పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్ అశోక్

పరిగి, అక్టోబర్ 11: పరిగి పట్టణంలోని టీటీడీ కల్యాణ మండపం ఆవరణలో దసరా ఉత్సవాల నిర్వహణకు ఏర్పాట్లు చేపట్టారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే రావణాసురుడి దహనం కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా టీటీడీ కల్యాణ మండపం ఆవరణను శుభ్రం చేయించారు. మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్, మున్సిపల్ కమిషనర్ వెంకటయ్య, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎ.సురేందర్, హిందూ ఉత్సవ సమితి అధ్యక్షుడు రమేశ్, నాయకులు బి.ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, ఎస్.భాస్కర్, శ్రీనివాస్, ముకుంద నాగేశ్వర్ తదితరులు శుక్రవారం దసరా ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు.

గ్రంథాలయ చైర్మన్‌కు సన్మానం

కొడంగల్, అక్టోబర్ 11: వికారాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా రాజేశ్‌రెడ్డి లయన్స్ క్లబ్ సభ్యులు శుక్రవారం సన్మానించారు. కొడంగల్ నియోజకవర్గానికి చెందిన వ్యక్తి చైర్మన్‌గా నియామకం కావడం చాలా సంతోషంగా ఉందన్నారు. అదేవిధంగా కొడంగల్ పట్టణానికి చెందిన సుధాకర్‌రెడ్డి పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నియమితులైన సందర్భంగా ఆయనను సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మురారి వాశిష్ట, సభ్యులు కేవీ రాజేందర్, జయతీర్థాచారి, భీమరాజు, మునీర్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు పూర్వ వైభవం తెస్తాం

నవాబుపేట, అక్టోబర్11: బీఆర్ఎస్‌కు పూర్వవైభవం తీసుకొస్తామని, నూతనంగా నియామకమైన నవాబుపేట మండల కమిటీ నాయకులు పేర్కొన్నారు. ఈ మేరకు తీర్మానం కూడా చేశారు. శుక్రవారం నవాబుపేట మండల బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల నూతన కమిటీని పార్టీ కార్యకర్తల సమక్షంలో ఎన్నుకొని జిల్లా అధ్యక్షుడు మెతుకు ఆనంద్ దృష్టికి తీసుకువెళ్లగా ఆయన వారిని అభినందించారు. అనంతరం నూతన అధ్యక్షుడు అనంతమ్మొళ్ల దయాకర్‌రెడ్డి మాట్లాడుతూ మండల నూతన అధ్యక్షుడిగా ఎన్నుకున్న కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీకి పూర్వ వైభవం తీసుకురావడానికి నిరంతరం పనిచేస్తానని, అందరిని ఏకతాటిపైకి తెస్తానని తెలిపారు. కాగా పార్టీ నూతన కమిటీ గౌరవ అధ్యక్షుడిగా పట్లోళ్ల భరత్‌రెడ్డి, అధ్యక్షుడిగా ఎ. దయాకర్‌రెడ్డి, కార్య నిర్వాహక అధ్యక్షుడిగా వడ్ల పురుషోత్తం చారి, ప్రధాన కార్యదర్శిగా మహేశ్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా మహ్మద్ అఫ్సర్‌ఖాన్, జి. దాస్‌గౌడ్, కార్యదర్శులు పి. మహేష్, ఆర్. శేఖర్, ఎన్ విష్ణుకుమార్, అమరేందర్‌రెడ్డి, కార్య నిర్వాహక కార్యదర్శి బి. మాణిక్‌రెడ్డి కోశాధికారి ఎం. జగన్‌రెడ్డి ఎన్నికయ్యారు.



జిల్లా అధ్యక్షుడు మెతుకు ఆనంద్‌ను కలిసిన నవాబుపేట మండల నూతన కమిటీ

వికారాబాద్, అక్టోబర్ 11 : దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం వికారాబాద్ ఆలంపల్లి ఆనంతపద్మనాభస్వామిని గరుడ వాహనంపై ఊరేగించారు. పెరుగు బసంతం సందర్భంగా ఆలంపల్లి అనంతపద్మనాభ స్వామికి భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. వికారాబాద్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ సుధాకర్‌రెడ్డి స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించి, స్వామివారి పల్లకీ మోశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో నరేందర్, ట్రస్ట్ చైర్మన్ పద్మనాభం, కౌన్సిలర్లు కిరణ్ పటేల్, పావని శేఖర్ రెడ్డి, సురేష్ గౌడ్, రామస్వామి, నాయకులు శంకర్ , కేదర్ నాథ్, మోహన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా : స్పీకర్

ఆలయ కమిటీ సభ్యులతో స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్

వికారాబాద్, అక్టోబర్ 11: వికారాబాద్ పట్టణంలో శ్రీ వేంకటేశ్వర స్వామి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా శుక్రవారం స్పీకర్, వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్‌కుమార్ స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయానికి సంబంధించి వికారాబాద్ పట్టణంలో రెండు ఎకరాల స్థలాన్ని కేటాయించాలని స్పీకర్‌ను కోరారు. ఆ స్థలంలో కల్యాణ మండపం నిర్మించి టీటీడీకి అందజేస్తామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. టీటీడీకి అనుబంధంగా శ్రీ వేంకటేశ్వరస్వామి ఉత్సవాలు జరుగుతాయన్నారు. ప్రతి సంవత్సరం వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతాయని కమిటీ సభ్యులు గుర్తు చేశారు. ఈ విషయంపై స్పీకర్ స్పందిస్తూ తిరుపతిలో జరుగుతున్న ఉత్సవాల మాదిరిగా ఇక్కడ కూడా జరగడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఆలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కులకచర్ల, అక్టోబర్ 11 : చౌడాపూర్ మండల పరిధిలోని బజ్జనాయక్‌తండాకు చెందిన వెంకట్‌ను దోమ ఇన్‌చార్జి ఎంఈవోగా నియమించినందున, గ్రామంలో పలువురికి వివిధ రకాలైన ఉద్యోగాలు సాధించినందున పరిగి తాలుకా సేవాలాల్ సేన అధ్యక్షుడు పాత్లావత్ భాస్కర్ నాయక్ ఆధ్వర్యంలో వారిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు విస్తావత్ పాండునాయక్, గోర్ సేనా బృందం, తండా పెద్దలు పాల్గొన్నారు.

బషీరాబాద్, అక్టోబర్ 11 దేవి నవరాత్రుల సందర్భంగా మండల కేంద్రంలో ఏర్పాటు చేసి దుర్గామాతను మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి శుక్రవారం సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు నర్సిరెడ్డి, మాజీ సర్పంచ్ జయమ్మ, నాయకులు రవిందర్‌సింగ్‌తన్వార్, రంగారెడ్డి, పాండురంగారెడ్డి, అబ్దుల్‌రజాక్, నాగేంద్రయ్య, సునిల్, శ్రీనివాస్, హరి, పాల్గొన్నారు.

వైభవంగా మహర్నవమి

తాండూరు, అక్టోబర్ 11: దేవిశరన్నవరాత్రి ఉత్సవాలు తాండూరు నియోజకవర్గంలో అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. శుక్రవారం మహర్నవమిని పురస్కరించుకొని భక్తులు అమ్మవారిని ప్రతిష్ఠించిన మండపాలు, ఆలయాల్లోని జగన్మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తాండూరు పట్టణంలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రతిష్ఠించిన అమ్మవార్లకు మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ కోట్రిక విజయలక్ష్మితో పాటు పలువురు నేతలు ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం చేశారు. ఆర్యవైశ్యసంఘం, వాసవి మహిళా సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కోట్రిక నాగలక్ష్మి నగరేశ్వర దేవాలయంలో అమ్మవారిని మైషాసురమర్ధినిగా అలంకరించారు. భక్తులు దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★తివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073. NT-331785-All

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్రయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

PUBLIC CAUTION NOTICE

The General Public are hereby informed and cautioned that my clients **1. Mr. AMBATI GOWTHAM REDDY, S/o A. RAMAKRISHNA REDDY, 2. Mr. A RAVINDRA REDDY, S/o. A. RAMAKRISHNA Reddy** both residents of Plot #4, Dwaraka Nagar, Krishnareddypet, Ameenpur, Hyderabad-502319 are planning to purchase the following property and paid substantial amount as advance and earnest money:

Semi-finished house consisting Ground Floor with built up area of 1200 Sq. Ft. and 1st Floor with built up area of 1400 Sq. Ft., total built up area of 2600 Sq. Ft. constructed on Plot No.5, admeasuring 158.3 Sq. Yards or 132.37 Sq. Mtrs, in the layout by name SREE VISHWAMITHRA ENCLAVES–IV A, which is formed in Survey Nos. 918 o/1, and 918 o/2, Situated at KOHEDA Village, Abdullapurmet Mandal, Under Turkayamjal Municipality, Ranga Reddy District, Under Registration Sub District, S.R.O. Pedda Amberpet bounded by North: Plot No.4, South: Plot No.6, East: Plot No.14, West: 40' Wide Road from Mrs. BOKKA MANJULA, W/o. B. BHEEM REDDY, aged about 41 years, Occupation: Business, R/o. H.No.-14-117/1/ D/ 3, Road No.3, Vivekananda Nagar Colony, L.B. Nagar, Mansoorabad, Ranga Reddy District - 500068.

Therefore the General Public, Family Members of Land Owners, Banks, Financial Institutions, etc. are hereby informed and cautioned that, if they are having any claim, title, right, interest, charge or any of its kind whatsoever in and over the above mentioned properties, they are requested to contact the undersigned along with all relevant original documents within 15 (Fifteen) days from the date of this Public Caution Notice, failing which my client will proceed further and complete the sale transaction in its Favour or its nominee's favour and if any claims & objections thereafter will not be entertained.

Place: Hyderabad
Date: 11/10/2024

Sd/- **M.A. TOUFEEQ AHMED**
Advocate
5th Floor, Sai Plaza, Above Lenskart, Opp. Metro Pillar No.678, JNTU-MIYAPUR Main Road, Hydernagar, Hyderabad – 500 072.
Mobile No. 8555952961

తాండూరులో ఆర్ఎస్ఎస్ కవాతు

తాండూరు, అక్టోబర్ 11: తాండూరులో శుక్రవారం నిర్వహించిన రాష్ట్రీయ స్వయం సేవక్ కవాతు ఆకట్టుకున్నది. దేశభక్తిని చాటుతూ తాండూరు పట్టణ పురవీధులగుండా భారత్ మాతాకీ జై అంటూ భారీ ర్యాలీ చేశారు. పథ సంచలన్ కొనసాగే మార్గంలో స్థానికులు ఆర్ఎస్ఎస్ కార్యకర్తలపై అడుగడుగునా పూల వర్షం కురిపించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భద్రతా చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ఎస్ ప్రతినిధులు మాట్లాడుతూ సంఘ్ కార్యకర్తలు పర్యావరణ , గోరక్షణ, దేవాలయాల రక్షణ, సనాతన సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు అంకితభావంతో కృషి చేస్తున్నారన్నారు.

కులకచర్ల మండల కేంద్రంలో..

కులకచర్ల : కులకచర్ల మండల కేంద్రంలోని వివేకానంద కళాశాల ఆవరణలో శుక్రవారం పదసంచలనం కార్యక్రమాన్ని ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కులకచర్ల గ్రామం నుంచి పెద్ద గేటు చౌరస్తావరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం వివేకానంద జూనియర్ కళాశాలలో వివిధ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాలమూరు విభాగ్ ప్రచారక్ ప్రముఖ్ బండి కిరణ్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కరణం ప్రహ్లాద్‌రావు, నాయకులు భీంరెడ్డి, వెంకటయ్యగౌడ్, ఎల్లయ్య, ప్రేమ్‌ప్రకాశ్‌రెడ్డి, ఆర్ఎస్ఎస్ కార్యవాహకులు రాజేశ్వర్ తదితరులు హాజరయ్యారు.

అనారోగ్య సమస్యతో ఆత్మహత్య..

కొడంగల్, అక్టోబర్ 11: అనారోగ్య సమస్యల కారణంగా ఆత్మహత్య చేసుకున్న ఘటన మండల పరిధిలోని లోతుకుంటతండాలో గురువారం రాత్రి చోటు చేసుకుంది. మృతురాలి కూతురు పాపిబాయి చేసిన ఫిర్యాదు ప్రకారం.. లొతుకుంటతండాకు చెందిన ఉల్కిబాయి కొంత కాలంగా కడుపు, మోకాళ్ల నొప్పులతో బాధపడుతున్నది. ఎన్ని వైద్య చికిత్సలు చేయించుకున్న తగ్గలేదని, గురువారం నొప్పులు తీవ్రమయ్యాయి. సాయంత్రం గ్రామంలో బతుకమ్మ వేడుకల్లో పాల్గొనేందుకు వెళ్లగా రాత్రి ఇంట్లో ఎవరూ లేని సమమంలో ఇంటి దూలానికి ఉరివేసుకొని మృతి చెందినట్లు తెలిపారు. మృతురాలి కూతురు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నట్లు పోలీసులు తెలిపారు.



బంట్వారం (కోట్‌పల్లి), అక్టోబర్ 9 : కోట్‌పల్లి, బంట్వారం మండలాలోని పలు గ్రామాల్లో దేవి నవరాత్రులలో భాగం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శుక్రవారం చివరి రోజు ఆయా గ్రామాల్లోని దేవతలను పలువురు ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు వివిధ మండపాల్లో కొలువు దీరిన దేవతలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదే తరహాలో ఆయా గ్రామాల్లో బతుకమ్మ సంబురాలను మహిళలు ఘనంగా జరుపుకున్నారు. వివిధ పూలతో అలంకరించిన బతుకమ్మలను ఆట, పాటాలతో తీసుకెళ్ళి గంగమ్మ ఒడి చేర్చారు.

వైభవంగా ఉత్సవాలు..

కొడంగల్, అక్టోబరు 11: దసరా ఉత్సవాలను పురస్కరించుకొని పట్టణంలోని జులైవాడలో వెలసిన శ్రీ చౌడేశ్వరీ అమ్మవారి ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా గురువారం సాయంత్రం అమ్మవారికి జల్ది కార్యక్రమాన్ని నిర్వహించారు. పట్టణ శివారులోని గాడిభావి శివాలయం ప్రాంతంలోని బావి వద్ద నుంచి గంగాజలాన్ని ఊరేగింపుగా ఆలయానికి తీసుకొచ్చారు. శుక్రవారం ఉదయం అమ్మవారికి ప్రత్యేకంగా పంచామృతాలు, గంగాభిషేకంతోపాటు పరిమళ ద్రవ్యాలతో అభిషేకం చేశారు. అనంతరం అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి విశేష పూజా కార్యక్రమాలను నిర్వహించి తొగులవీర క్షత్రీయ సేవా సమితి ఆధ్వర్యంలో అఖండజ్యోతి ఉత్సవాన్ని నిర్వహించారు

ఘనంగా కుంకుమార్చన...

కులకచర్ల, అక్టోబర్ 11 :మండల పరిధిలోని ఇప్పాయిపల్లి గ్రామంలో శుక్రవారం కుంకుమార్చన కార్యక్రమాన్ని మహిళలు ఘనంగా నిర్వహించారు. దేవీనవరాత్రుల్లో భాగంగా అమ్మవారికి కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ వెంకట్‌రెడ్డి, మాజీ సర్పంచ్ అనురాధ బాల్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ పద్మరఘుగౌడ్, ఎంపీటీసీ సంధ్య ఆనంద్, అజయ్, బుచ్చిరెడ్డి, ఫీల్డ్‌అసిస్టెంట్ నర్సింహులు, భీంరెడ్డి, భరత్‌కుమార్, మల్లయ్య, విజయ్‌కుమార్, రాచంద్రయ్య, యాదయ్య, శ్రీనివాస్, శంకర్, గ్రామ పెద్దలు, ఉత్సవ కమిటి సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మురికికాలువలో పడి వ్యక్తి మృతి

పరిగి, అక్టోబర్ 11: మురికికాలువలో పడి ఓ వ్యక్తి మృతిచెందిన ఘటన పరిగి మండలం సయ్యద్‌మల్కాపూర్ గ్రామంలో జరిగింది. ఎస్ఐ సం తోష్‌కుమార్ కథనం ప్రకారం సయ్యద్‌మల్కాపూర్‌కు చెందిన ప్యాట చంద్రయ్య 15 ఏండ్లుగా భార్యతో దూరంగా ఉంటున్నారు. తన తల్లి బాలమ్మ, తాను ఒక గది అద్దెకు తీసుకొని నివాసముంటున్నారు. చంద్ర య్య మద్యం తాగుడుకు అలవాటు పడి అనారోగ్యంతో ఉన్నాడు. ఈనెల 9వ తేదీన రాత్రి 8 గంటల సమయంలో ఇంట్లో నుంచి వెళ్లిన చంద్రయ్య ఇంటికి తిరిగి రాలేదు. మరుసటి రోజు మధ్యాహ్నం 2 గంటలకు అద్దెకు ఉంటున్న ఇంటి సమీపంలో మురికికాలువలో కాళ్లు కనిపించాయి. కాలువలో నుంచి బయటకు తీసి చూడగా చంద్రయ్య అప్పటికే చనిపోయి ఉన్నాడు. మద్యం సేవించి కాలువ దాటుతూ అందులో పడి మృతి చెందాడని, తల్లి బాలమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సంతోష్‌కుమార్ తెలిపారు.

వివాహిత అదృశ్యం

బషీరాబాద్, అక్టోబర్ 11 : పర్షనాయక్‌తండాకు చెందిన రవి, లక్ష్మి భార్య భర్తలు వీరికి ఇద్దరు సంతనం కూతురు సరిత కొడుకు జగన్ ఉన్నారు. అయితే శుక్రవారం ఉదయం 10:30 గంటల సమయంలో లక్ష్మి తన పిల్లలను తీసుకుని ఇంటి నుంచి బయటకి వెళ్లింది. ఎంతకీ ఇంటికి రాకపోవడంతో కుటుంబీకులు లక్ష్మి తల్లి చౌహన్ లాలీబాయి స్థానిక పోలీస్ స్టేషన్‌కు చేరుకుని పోలీసులకు ఫిర్యాదు చేసింది.